## ఎమ్మెల్సీ నాగబాబుని కలిసిన జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 4: ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత తొలిసారి పిఠాపురం నియోజకవర్గం విచ్చేసిన కొణిదల నాగబాబును శుక్రవారం జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబుకు సాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగ్గంపేట నియోజకవర్గం లోని పలు అంశాలపై చర్చించారు. ఎమ్మెల్సీ నాగబాబు తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి చందు, మాదారపు వీరబాబు, గోకేడ ప్రసాద్, రాము, కాయల మణికంఠ, పాలెం బాబీ తదితరులు ఉన్నారు.




# పెన్ పవర్

ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు







## కొందరు అధికార పార్టీ మండల నాయకుల చేతిలో మగ్గిపోతున్న తాళ్ళపూడి

**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రిల్ 4:** తూర్పు గోదావరి జిల్లాలో కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లాలోని ప్రజల సమస్యలను పీజీఆర్ఎస్-మీకోసం కార్యక్రమం ద్వారా త్వరితగతిన న్యాయం జరిగేలా పరిష్కరిస్తున్నారు. అదేవిధంగా కొవ్వూరు నియోజకవర్గంలో ఆర్డీవో రాణి సుస్మిత ప్రజా సమస్యలను పీజీఆర్ఎస్-మీకోసం కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తూ, ప్రజా సమస్యలు న్యాయబద్ధంగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తున్నారు. ఇది ఇలా ఉంటే కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్ళపూడి మండల కేంద్రంలో ప్రజా సమస్యలు మాత్రం కొందరు అధికారి పార్టీ మండల నాయకుల వల్ల పరిష్కరించబడటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు పలు శాఖల అధికారులు నాయకులు చెప్పింది చేయడమే తప్ప, ఇది నిజమా అబద్ధమా అన్నది చూడడం లేదని వినికిడి. జిల్లా కలెక్టర్, ఆర్డిఓ జిల్లా ప్రజలు వ్యయప్రయాసలు పడి జిల్లా కేంద్రాలకు రాకుండా స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో సమస్యలు పరిష్కరించుకోమని తెలియజేస్తున్నారు. కానీ తాళ్లపూడి ప్రజల సమస్యలు మాత్రం న్యాయబద్ధంగా జరగట్లేదని, అధికార పార్టీ నాయకుల ఆశీస్సులు పొందిన వారికి మాత్రమే అధికారులు పనులు చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాంటప్పుడు పీజీఆర్ఎస్-మీకోసం కార్యక్రమాలు లాంటివి ఎందుకని, అధికార పార్టీ నాయకులను ప్రసన్నం చేసుకుంటే సరిపోతుందని చాలా మంది అనుకుంటున్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోకి ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం వెళ్ళినప్పుడు అధికార పార్టీ మండల నాయకులని కలిశారా అని అధికారులు అడగడం జరుగుతుందని చెపుతున్నారు. పైగా అక్రమ మట్టి, ఇసుక రవాణా, భూకబ్జాలు, ఇసుక ర్యాంపుల్లో డ్రెడ్జింగ్ వంటి తదితర దందాల్లో తాళ్ళపూడికి చెందిన కొందరు అధికార పార్టీ మండల నాయకుల పాత్రే ఎక్కువగా ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాంటి విషయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా లేదు. మా వల్లే ఓట్లు పడిపోతున్నాయనే హంగామా కూడా చేస్తారు. ఈ విషయం కూడా పార్టీ అధిష్టానం గ్రహించాలని ప్రజలు కోరుకుంటున్నారు. జిల్లాలోని ఉన్నతాధికారులు తాళ్ళపూడిలోని కొందరు అధికార పార్టీ మండల నాయకుల నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.




## గొల్లపల్లి రఘునాథ స్వామి కళ్యాణానికి సంబందించిన సరుకుల విషయంలో ఈఓ 150,000 కుంబకోణం

**నూజివీడు, పెన్ పవర్, ఏప్రిల్ : 4:**ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి రఘునాథ స్వామి కళ్యాణం కి సంబంధించి సరుకులలో ఈఓ భారీ కుంభకోణానికి ప్రయత్నించినట్లు సమాచారం సరుకులకు సంబంధించి ఈవో ప్రైవేట్ దుకాణంలో తనకు నచ్చిన వారి దగ్గర సరుకులకు ఇంత ఖర్చు అవుతుంది అని ఒక లిస్టు ఇచ్చి గ్రామంలో దేవస్థానం భక్తులకు చూపించగా భక్తులు షాక్ కి గురైనట్లు సమాచారంతక్షణమే ఆలయ కమిటీ అలాగే గొల్లపల్లి గ్రామంలో ఉన్న పెద్దలు అలర్ట్ అవటంతో సుమారు 150,000 ఆలయ సొమ్మును పక్క దారి పట్టించడానికి ప్రయత్నించినట్లు సమాచారం దీంతో గ్రామంలో ఉన్న ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు ప్రజలు గొల్లపల్లి రఘునాథ స్వామి ఆలయ ఆఫీస్ దగ్గరకు వెళ్లి ప్రశ్నించగా, ఇంత సొమ్మును పక్కదారులు పట్టించడానికి చేసినా ఈఓ ప్రవర్తన పట్ల అక్కడ గందరగోళం ఏర్పడినట్లు సమాచారం

## పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మంగలక్ష్మి



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ గా పెద్దాపురం మండలం ఆర్.బి.కొత్తూరు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత నూనె రామారావు సతీమణి నూనె మంగలక్ష్మి ఎంపికయ్యారు. ఈ మేరకు టిడిపి అధిష్టానం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. మెట్ట గ్రామానికి చెందిన మంగలక్ష్మికి ఏఎంసీ చైర్మన్ పదవి దక్కడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఆమె భర్త రామారావు సీనియర్ టీడీపీ నేతగా కొనసాగుతున్నారు. ఏఎంసీ చైర్మన్ గా ఎంపికైన మంగలక్ష్మిని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మండల టీడీపీ అధ్యక్షుడు కొత్తిం వెంకట శ్రీనివాసరావు (కోటి )తో పాటు పలువురు ప్రముఖులు, కూటమి నేతలు అభినందించారు

## నాలుగేళ్లుగా కథలని పనులు



**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4 :** దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలంలోని సచివాలయాల నిర్మాణాలు ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్నాయి. గత ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన సచివాలయాల నిర్మాణాలు నత్తతో పోటీ పడ్డాయి. వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఈ పనులు పూర్తి కాలేదు. బిల్లులు రాలేదని గుత్తేదారులు పనులు మధ్యలోనే ఆపేశారు. ఐదేళ్లుగా ఇవి ఉత్సవ విగ్రహాలుగా దర్శనమిస్తున్నాయి. మండలంలోని ఏపూరు, కలపర్, వసంతవాడ, కొక్కిరపాడు, తోట గూడెం తో సహా పలుచోట్ల స్థలాలు కేటాయించడంతో పనులు నాలుగేళ్ల క్రితం పనులు మొదలుపెట్టారు. ఒక్క బిల్లు కూడా రాకపోవడంతో గుత్తేదారులు గుత్తేదారులు పనులు మధ్యలోనే ఆపేశారు. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. చేసిన ఖర్చులో కొంత మాత్రమే రావడంతో పనులు చేయడానికి ఆసక్తి చూపలేదు. నిర్మాణాలు ఆగిపోయాయి. వాటిని పూర్తి చేయించాలని గత ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు అధికారులను కోరిన ఫలితం లేకుండా పోయింది. ఇంతలో సార్వత్రిక ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంతో గుత్తేదారుల్లో ఆశలు చిగురించాయి. కూటమి ప్రభుత్వమైన బిల్లులు చెల్లిస్తుందన్న ఆశతో వారంతా ఉన్నారు. పాలకుల ఆదేశాల మేరకు అధికారులు గుత్తేదారులతో పనులు చేయించడానికి సన్నాహాలు చేస్తున్నారు. నాలుగేళ్లుగా పూర్తిగా నిర్మాణాలు ఈ ఏడాదైనా పూర్తవుతాయా అన్న సందేహంలో ప్రజాప్రతినిధులు ఉన్నారు. మండలంలో కొత్తూరు, అప్పన వీడు సచివాలయాలు అందుబాటులోకి వచ్చాయి. మరికొన్ని వివిధ దశల్లో ఆగిపోయాయి.

## బదిలీ పై వెలుతున్న కార్యదర్శులకు ఘన సన్మానం



**గంగవరం ,పెన్ పవర్, ఏప్రిల్4:** మండలంలో పనిచేసి ఇతర మండలాలకు బదిలీపై వెళ్లిన 11 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు కు ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో .లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీపీ కృష్ణారెడ్డి ,జడ్పిటిసి బేబీ రత్నం ,వైస్ ఎంపీపీ గంగాదేవి, గంగవరం సర్పంచ్ అక్కమ్మ, ఉపాధి ఏపీ ఓ ప్రకాష్, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శులు అజయ్, వెంకటేష్ ,కృష్ణ స్వామి, శివప్రసాద్, శివ గణేష్ నానాజీ, శ్రీ లలిత, చంద్రశేఖర్, హరీష్ ,రామ లత,తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ,సచివాలయాల సిబ్బంది ,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్



**భీమవరం/తాడేపల్లిగూడెం , పెన్ పవర్,ఏప్రిల్ 4:**జిల్లాలో మే 4న నిర్వహించే నీట్ పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లను అత్యంత పగడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ నాగరాణి నీట్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, పరీక్షలు నిర్వహణ డిస్టిక్ నోడల్ అధికారి, ఎన్ఐటి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2,100 మంది అభ్యర్థులు నీట్ పరీక్షలు రాయడానికి తాడేపల్లిగూడెంలోని ఎన్ఐటి, శశి కాలేజీ లలో రెండు సెంటర్లను కేటాయించారని తెలిపారు. మే 4వ తేదీన పరీక్షలను నిర్వహించారు. పరీక్ష ఆఫ్ లైన్ లో జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లకు ఇప్పటినుండే సంబంధిత సెంటర్లను పూర్తిస్థాయిలో పరీక్షించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, డిఇఓ ఇ. నారాయణ, పరీక్షలు నిర్వహణ జిల్లా నోడల్ అధికారి ఎన్.జయరాం, ఎన్ఐటి. సూపరింటెండెంట్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ ఎన్.సునీల్ కుమార్, తాడేపల్లిగూడెం డిఎస్పి డి.విశ్వనాథ్ పాల్గొన్నారు.

## బీసీ స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు బ్యాంకర్లు కృషి చేయాలి.



జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 4 :**జిల్లాలో వెనకబడిన తరగతుల వర్గాలకు స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.జిల్లా వెనుకబడిన తరగతులు సేవా సంస్థ ద్వారా బీసీ, ఈడబ్ల్యుఎస్, కాపు కార్పొరేషన్ల కింద రుణాలు మంజూరుపై శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. బీసీ కార్పొరేషన్, జిల్లా పరిషత్, బ్యాంకు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. వెనకబడిన తరగతుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా స్వయం ఉపాధి పథకాల మంజూరుకు బ్యాంకర్లు చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో కలిసి చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు సంబంధించి గత మార్చి నెల 10నుంచి 25వ తేదీ వరకు లబ్ధిదారుల ఆన్ లైన్ లో దరఖాస్తు స్వీకరించగా సుమారుగా 57 వేలు దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్లు, జనరిక్ మెడికల్ షాపులు, ఎంఎస్ఎంఈ గ్రూపులకు, మేదర, కుమ్మరి, శాలివాహన వర్గాల వారికి ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 11న జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా రుణాలు మంజూరు ప్రక్రియను ప్రారంభించనున్నాదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా వివిధ మండలాల ఎంపీడీవో, మున్సిపాలిటీల కమిషనర్ల లాగిన్ ల నుంచి బ్యాంకర్లకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, రుణాలు మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అందిన దరఖాస్తుల్లో 25 శాతం దరఖాస్తులకు ఈ నెల 11న రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

సమావేశంలో డీఆర్వో జె.వెంకటరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీసీసీబీ సీఈవో ఆర్వీ. నరసింహారావుబీ ఎల్డీఎం సీహెచ్ఎస్వీ. ప్రసాద్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ఆలయానికి భూమి పూజ.



**కె గంగవరం పెన్ పవర్ ఏప్రిల్ 4:**మండల కేంద్రమైన కె గంగవరం గ్రామంలో రైల్వే కాలనీలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయానికి శుక్రవారం భూమి పూజ, హెూమం, పూర్ణాహుతి చేశారు. భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారు రేకుల షెడ్డులో ఉండేవారు. రేకుల షెడ్డుని తీసివేసి కొత్త ఆలయం నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వీరబాబు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ షెడ్లను పరిశీలించిన పీడి



**కాజులూరు,పెన్ పవర్,ఏప్రిల్ 4** మండల పరిధిలో ని గొల్లపాలెం గ్రామంలో మార్కెట్ షెడ్లను శుక్రవారం డి ఆర్ డి ఎ, పి డి జి .శ్రీనివాస్ పరిశీలించారు. 2009 లో గొల్లపాలెం సెంటర్లో డి ఆర్ డి ఏ నిధులతో నిర్మించిన షెడ్లు కొంత కాలంగా నిరుపయోగంగా ఉన్నాయి. అయితే గొల్లపాలెం ఆర్య వాటం, తదితర గ్రామాలలో కలంకారి వ్యాపారు లు అద్దకం వస్త్రాలు తయారుచేసి,ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ ఉంటారు.ఈ నేపథ్యంలో కలంకారి వ్యాపారులు గొల్లపాలెంలో నిరుపయోగంగా ఉన్న షాపులను ప్రభుత్వ అధికారులు వేలంపాట నిర్వహించి,పాటదారులకు అప్పగిస్తే ప్రభుత్వానికి కొంత ఆదాయం వస్తుంది.అలాగే చేనేత కార్మికులకు, కలంకారి వ్యాపారులకు ఎంతో దోహద పడుతుందని స్థానికులు డి ఆర్ డి ఏ పీడీకి పలు మార్లు వినతులు అందజేసినట్లు కలంకారి వ్యాపారులు మీడియాకు తెలిపారు.ఈ నేపథ్యంలో డీఆర్ డిఏ పీడీ ఆ షాపులను పరిశీలించారు.ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ వ్యాపారులకు ప్రభుత్వ షాపులను వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. అయితే త్వరలో మార్కెట్లోని షాపులకు వేలంపాట నిర్వహించి, అర్హత పొందిన పాట దారులకు నిబంధనలమేరకు అప్పగించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొప్పుల సత్తిబాబు, వెలుగు ఏపీఎం కె.సురేష్, గొల్లపాలెం కార్యదర్శి కె.వి.రవి ప్రసాద్,అంగర కృష్ణ,కొల్లి హనుమంతు, కలంకారి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాను వదిలేద్దాం ప్రశాంతంగా జీవిద్దాం

- కొరుకొండ ఎక్సైజ్ సీఐ కె. శ్రీనివాస్ బాలాజీ




**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 04:**నాటు సారాను వదిలేద్దాం ప్రశాంతంగా జీవిద్దాం మని నాటు సారా లేని గ్రామాలు సంక్షేమానికి సంకేతాలు అని ప్రొహిబిషనల్ ఎక్సైజ్ సీఐ కె. శ్రీనివాస్ బాలాజీ పిలుపునిచ్చారు, శుక్రవారం నాడు సీతానగరం మండలపరిధిలోని పలు గ్రామాల్లో సారాకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయ 20 కార్యక్రమంలో భాగంగా సారా వద్దు ప్రాణాలే ముద్దు అని కళాజాత బృందాలచే సారా వల్ల కలిగే అనర్ధాలు
పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసాశ్రమమైన పద్ధతిలో నాటు సారా తయారు చేస్తారని వాటిని సేవించడం వల్ల మనిషి శరీరంలో అవయవాలు త్వరగా తిన దెబ్బతిని మరణిస్తారని కావున సారాన్ని మానండి మీరు ఆరోగ్యం గా ఉండండి అని తెలియజేశారు. పచ్చని పల్లెల్లో ప్రశాంతంగా ఉండే జీవితాల్లోకి సేవించడం వలన మీ కుటుంబాలను చిన్న భిన్నమైపోయి విచ్ఛిన్నమైపోతున్నారు నాటు సారా లేని ఇల్లు ఆనందాల హరివిల్లు ఉంటుందన్నారు, నాటుసారా లేని పల్లెల్లో ప్రగతికి చిహ్నాలనీసారా మత్తుని వదిలేద్దాం భవితకు బాటలు వేసేద్దాం అని తెలియజేశారు. సారా మానేసి సగర్వంగా జీవించాలన్నారు. నాటు సారాకు పలకండి స్వస్తి అదే మీ బతుకు చీకట్లకు విముక్తి కలిగిస్తుందన్నారు, నాటు సారా గ్రామ విక్రయాలు మానుకుంటే మీ ఉపాధి కొరకై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మీలో ఉన్న మెలకువలను బట్టి ప్రభుత్వం ద్వారా ఉపాధి మార్గం కల్పిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి.

-జగ్గంపేట సి ఐ, వై ఆర్ కె శ్రీనివాస్.



**కిర్లంపూడి,పెన్ పవర్, ఏప్రియల్ 4:** ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడమే కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్,వై. ఆర్.కె.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాత్రి కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులు ఆపి హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాద మరణాలను విపులంగా వివరించడమే కాకుండా , ఇకపై ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించేలా కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎంతో మంది రోడ్డు ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడుతున్నారని,అటువంటి కుటుంబాలు పరిస్థితి ఊహించలేమన్నారు. ముందు జాగ్రత్త చర్యగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 4:**తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని పెంటపాడు మండలంలో పలు గ్రామాల్లో పూర్తి చేయబడిన అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. పెంటపాడు మండలం పరిమళ, పడమర విప్పరు, యానాలపల్లి, కే పెంటపాడు, మౌంజీపాడు, జట్లపాలెం, ఉమామహే శ్వరం, ఆకు తీగ పాడు, రామచంద్రపురం, రావిపా డు, వల్లూరుపల్లి, తదితర గ్రామాల్లో ఇటీవల నూత నంగా నిర్మించిన సీసీ రోడ్లు, బీటి రోడ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అన్ని పల్లెటూర్లలో రోడ్లు వేయించామనారు. గడచిన ఐదేళలో అభివృద్ధికి నోచుకోని ఆంధ్ర రాష్ట్రం చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత నరేంద్ర మోడీ సహకారంతో, పవన్ కళ్యాణ్ నిజాయితీతో ప్రతి పల్లెటూరిని ఆదుకోవాలనే సంకల్పంతో గ్రామ రూపురేఖలు మారుతు న్నాయి. నియోజకవర్గంలో మూడు కోట్ల నలభై లక్షలతో రోడ్లు పని మొదటి విడతలో పూర్తి చేశామన్నారు. మరొక విడతలో 10 కోట్ల రూపాయలతో గ్రామాల్లో రోడ్లన్నీ వేయిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రోడ్లు , నీరు అన్ని గ్రామాల్లో సమృద్ధిగా అందిస్తామని వివరించారు.

బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ నియోజకవర్గం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో భారీ



స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని, ఎక్కడ ఏ పని జరగాలన్న ప్రజల సహకారం కోరుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముందుకు సాగుతున్న తీరు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేఅనుచరుడే పి ఆర్ సి పురం కీచకుడు..



**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 4**
తమ కామ వాంఛను తీర్చాలంటూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నల్లమిల్లి మణికంఠ రెడ్డి (అయ్యప్ప) వైయస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డికి ముఖ్య అనుచరుడని ఆయన అండదండలు చూసుకుని అపర కీచకుడిలా వ్యవహరించాడని అనపర్తి మండల బిజెపి అధ్యక్షుడు కర్రి బుల్లి రెడ్డి పేర్కొన్నారు.
అనపర్తి మండలం పీర రామచంద్రపురం చెందిన సచివాలయ కన్వీనర్ గా వ్యవహరించిన నల్లమిల్లి మణికంఠ రెడ్డి ( అయ్యప్ప రెడ్డి) మహిళలను వేధింపులకు గురి చేసాడన్నారు. శుక్రవారం అనపర్తి కూటమి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం వైసీపీ కన్వీనర్ సత్తి సూర్యనారాయణ రెడ్డికి ముఖ్య అనుచరుడని పిఆర్ సి పురం లో ఉన్న సచివాలయం కు వచ్చి వెళ్లే మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించాడని, లైంగికంగా వేధించడని బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నాడని తెలిపారు. గత వారం రోజుల క్రితం ఓ మహిళ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించారని అన్నారు. అంతేకాకుండా మణికంఠ రెడ్డి అనేకమంది మహిళలను ఇదేవిధంగా బ్లాక్మెయిల్ చేసినట్లు బయటకు వస్తున్నాయని అన్నారు. వైసిపి కీలక నాయకుడిగా గ్రామంలో చలామణి అవుతూ అనేక దుర్మార్గపు కార్యక్రమాలు చేపట్టడంలో ముందు వరసలో ఉన్నాడని అన్నారు. ఐదేళ్లగా వైసీపీ నాయకులు తమ వెంట తిప్పుకున్న మణికంఠ రెడ్డి ఎటువంటివాడో తెలియదా అని ప్రశ్నించారు. మణికంఠ రెడ్డితో అంట కాగిన డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఈ విషయం ఎందుకు పెదవి విప్పడం లేదని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా రైతు విభాగం కార్యదర్శి ద్వారంపూడి తాతా రెడ్డి , బీజేపీ అనపర్తి మండల యూత్ అధ్యక్షుడు కోనాల మణికృష్ణా రెడ్డి, దుర్గారెడ్డి, ఓగిరెడ్డి గణేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీల బలోపేతానికి కృషి -డిపిఓ డి శాంతా లక్ష్మి



**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 4:**రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల బలోపేతానికి కృషి చేస్తుందని డిపిఓ డి శాంతా లక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని బొబ్బర్లంక పేరవరం రాజవరం ఉచ్చిలి గ్రామాల్లో చెత్త నుండి సంపద కేంద్రాలను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త నుండి చంపద కేంద్రాల ద్వారా గ్రామాల్లో ఉన్న చెత్తని తొలగించి వీటి ద్వారా సంపద సృష్టించుకోవచ్చని సూచించారు వేసవిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కార్యదర్శులకు సూచించారు ఆమె వెంట ఈఓపిఆర్డి చంద్రశేఖర్ కార్యదర్శి శివరామకృష్ణ కార్యదర్శులు ఉన్నారు.

## రబీ సీజన్ కు రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ గొల్లపల్లి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 4:** ఏలేశ్వరం రూరల్ మండలంలో ప్రభుత్వం ప్రారంభించిన రైతు సేవా కేంద్రాలను చిన్న సన్నకారు కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో రబీ సీజన్ 2024-25 కు గాను 16 రైతు సేవా కేంద్రాలకు సంబంధించిన 8 క్లస్టర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి మాట్లాడుతూ రబీ సీజన్ లో కనీస మద్దతు ధర సాధారణ రకానికి(ఎం టి యు-1121)
100 కేజీలకు - 2300 రూపాయలు,75 కేజీలకు - 1725 రూపాయలు,గ్రేడ్ -ఎ రకానికి ( ఎం టి యు-1156, ఆర్ ఎన్ ఆర్-150428)
100 కేజీలకు - 2320 రూపాయలు,
75 కేజీలకు - 1740 రూపాయలు,
తేమ శాతం:-17 శాతం లోపు ఉండేలా ఆరబెట్టాలి అని అన్నారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బందిని వినియోగించుకుని కేవలం రెండు రోజులలో కనీస మద్దతు ధర పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూతి బూరయ్య , జ్యోతుల పెద్దబాబు, పెంటకోట శ్రీధర్, పలివెల శ్రీనివాస్ , మండల తహశీల్దార్ టి.ఆనంద్ కుమార్ , మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామ ఎన్ డి ఏ కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతు సేవా కేంద్ర ఇంచార్జ్ లు, సొసైటీ సిబ్బంది, ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మాక్ డ్రిల్ ప్రదర్శన



**వేలేరుపాడు,పెన్ పవర్, ఏప్రిల్ 4 :**ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై వేలేరుపాడు మండలం చిగురుమామిడి గ్రామంలో శుక్రవారం రాష్ట్ర విపత్తు నివారణ దళం సభ్యులు ప్రదర్శన(మాక్ డ్రిల్) నిర్వహించారు.తూఫానులు, వరదల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తు నివారణ దళం సిబ్బందితో ఆయా ప్రాంతాల ప్రజలకు అవగాహన కలిగించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ తెలియజేసారు.విపత్తు అత్యవసర పరిస్థితులలో ప్రజలు అప్రమత్తతో ఉండాలని,ఈ కార్యక్రమంలో తెలియజేసిన అంశాలను పాటించాలని రమణ చెప్పారు.ఈ కార్యక్రమంలో
వేలేరుపాడు తహశీల్దార్ రెవిన్యూ రాష్ట్ర విపత్తు నివారణ సిబ్బంది,ప్రభృతులు పాల్గొన్నారు.

## మీడియా స్వేచ్ఛను హరిస్తే సహించం




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 4:**
మీడియా స్వేచ్ఛను హరిస్తే సహించేది లేదని పలువురు జర్నలిస్టులు హెచ్చరించారు. తాడేపల్లిగూడెం ఏరియా ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అత్యవసర సమావేశంలో జర్నలిస్టుల నేతలు తమ అభిప్రా యాలను వెల్లడించారు. రచ్చ మీడియా వార్త కథనాలపై తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్లో నిరాధార ఆరోపణ లతో కేసులు నమోదు చేయడంపై జర్నలిస్టులు గళమెత్తారు. ఎటువంటి సంబంధం లేని ఇటువంటి కేసులు నమోదు చేయడం ద్వారా జర్నలిస్టుల గళాన్ని అణగదొక్కలేరని నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. తప్పుడు కంప్లైంట్ లు ఇచ్చిన వారిపైన, తప్పుడు కేసులు నమోదు చేసిన వారిపైన పూర్తి విచారణ జరిపి సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్దేశ్య పూర్వకంగా జర్నలిస్టులపై కానీ మీడియా సంస్థలపై కానీ కేసులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిశెట్టి రంగ సురేష్ అధ్యక్షత వహించగా కార్యదర్శి గొలిమే బుజ్జి బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జక్కంశెట్టి శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, జిల్లా నాయకులు లక్ష్మయ్య, గారపాటి ప్రసాద్, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు యడ్లపల్లి మురళీకృష్ణ, చిక్కాల రామకృష్ణ, అడపా మాణిక్యాలరావు, స్వతంత్ర పశ్చిమగోదావరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆరేటి సతీష్, పెద్దోజు మురళీకృష్ణ, పాలడుగుల సతీష్, మైలవరపు రవి కిరణ్ తదితరులు జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. అనంతరం తాడేపల్లిగూడెం ఎంఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు న్యాయం చేయాలని తప్పుడు కేసులు ఎత్తివేయాలని కోరారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనం: రాష్ట్ర మంత్రి నిమ్మల

- కూటమి ప్రభుత్వాన్ని మరో పదిహేనేళ్లు ఆశీర్వదించండి
- వ్యవసాయాన్ని ఆదుకొని జగన్ ను తరిమికొట్టండి



**పెనుమంట్ర (పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ 4:** జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, రాష్ట్రంలో మంచి పాలన అందిస్తున్న కుటమి ప్రభుత్వానికి మరో పదిహేనేళ్లు కొనసాగేలా అన్నదాతలు అండగా నిలవాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం పూలపల్లి లో కోటి ఆరు లక్షలతో జున్నూరు పంట కాలువ వెంబడి నిర్మించనున్న రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ గత ఐదేళ్లు పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంతో పాటు అన్నదాతలను పట్టించుకోలేదని, వ్యవసాయాన్ని గాలికి వదిలేసాడు అన్నారు. అటువంటి జగన్కు రాష్ట్ర ప్రజల బుద్ధి చెప్పారని భవిష్యత్తులోను మళ్లీ అధికారంలోకి రాకుండా బెంగళూరు తరిమికొట్టాలన్నారు. గత 2014 ..19 టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడంతో పాటు ప్రజలను ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కించారని ఆ తరువాత దురదృష్టవశాత్తు వైసీపీ అధికారంలోకి రావడంతో ఒక్కసారిగా కిందకు దింపేసింది అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే వైకుంఠపాళీ వలె చంద్రబాబు నిచ్చిన ఎక్కించి పైకి తీసుకువెళ్లగా జగన్ పాము కాటు వేసి కిందకు దింపేశారని మంత్రి రామానాయుడు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో జిన్నూరు ఛానల్ రహదారి నిర్మాణం చేపట్టింది తానే నన్నారు. వైసిపి ఐదేళ్లలో రోడ్డుకు రాయి కూడా వేయలేదన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వంలో అన్నదాతకు మేలు ఈ రోడ్డు వేస్తున్నామని గత ప్రభుత్వానికి , ప్రజా ప్రభుత్వానికి తేడా తెలుసుకోవాలని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏ ఏం సీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, ఇరిగేషన్ డిఇ వెంకటనారాయణ, తాసిల్దార్ యడ్ల దుర్గా కిషోర్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు,వేగేశ%అ% శ్రీహర్రాజు, గుబ్బల హరిప్రసాద్, గబ్బిడి నరసింహారాజు, నున్నబోయిన నాగరాజు, జక్కంపూడి భాస్కరరావు, పాలపర్తి చాంద్ రాజు, సయ్యద్ రబ్బాని, షేక్ మీరా, ఈద శివ, బొక్క గోపాలకృష్ణ, గూడూరి శ్రీను, గూడూరి హరికృష్ణ, కళ్యాణం వెంకన్న, గుబ్బల సుబ్బారావు, గుబ్బల శ్రీను , గుడిసె సురేంద్ర, మామిడి శెట్టి సంటి, జుత్తుగ రాము తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి వెన్నుపోటు రాజకీయాలపై ముస్లింలు
# మండిపాటు: రాష్ట్ర మంత్రి నిమ్మల

- ఏపీ ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పినా తీరు మార్చుకొని జగన్
- ఇప్పటికైనా జగన్ ఓపెన్ గా మాట్లాడాలంటూ మంత్రి నిమ్మల హితవు



**పెనుమంట్ర,(పోడూరు), పెన్ పవర్ ఏప్రిల్ 4 :** వైసిపి వెన్నుపోటు రాజకీయాలపై ముస్లిం సోదరులు మండి పడుతున్నారని, ముస్లిం సోదరుల పట్ల జగన్ ద్వంద వైఖరి ఆంధ్రప్రదేశ్లోనే కాదు యావత్తు దేశానికి తెలిసిందని,రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం పూలపల్లి లో శుక్రవారం కోటి ఆరు లక్షలతో జిన్నూరు ఛానల్ పంట కాలువ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ మరోసారి జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయం బయటపడిందన్నారు.వక్ఫ్ బిల్లు విషయం లో ఎన్డీఏకు బలం ఉన్న లోక్ సభలో వ్యతిరేకించి, కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో అనుకూలంగా వైసిపి ఓటు వేసింది అన్నారు.జగన్ సూచనలతోనే రాజ్యసభలో బిల్లుకు మద్దతుగా వైసీపీ ఎంపీలు ఓటు వేశారన్నారు.

ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు ఓటింగ్ తర్వాత విప్ జారీ తో వైసిపి డ్రామా ఆడిందన్నారు.ఓటింగ్ తరువాత విప్ జారీ చేయడం లోక్ సభ చరిత్రలోనే లేదన్నారు.రాజ్యసభలో మద్దతుపై జగన్ నిజ స్వరూపం మైనార్టీ వర్గానికి అర్థమయింధని తెలిపారు.వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు, నిన్నటి వరకు వైసిపి కబుర్లు. నేడు రాజ్యసభలో సైలెంట్ గా మద్దతు ఇచ్చిందంటే ద్వంద వైఖరి తెలిసిందన్నారు.జగన్ తీరుతో షాక్ తిన్న ముస్లిం వర్గాలు, వైసిపి వెన్నుపోటు రాజకీయాలపై ముస్లింల మండిపడుతున్నారనీ చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ తీరులో మార్పు లేదని ఇప్పటికైనా ఓపెన్ గా మాట్లాడటం నేర్చుకోవాలని మంత్రి రామానాయుడు హితవు పలికారు.

# కార్పొరేషన్ రుణాలకు అభ్యర్థుల ఎంపిక



**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 4:**మండల ప్రజా పరిషత్ కార్యాలయములో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు కాపు, బి.సి. ఇ.డబ్ల్యు.ఎస్. కార్పోరేషన్ ఋణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తుదారులకు ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, ఆంధ్రబ్యాంక్, కెనరా బ్యాంక్ మేనేజర్లు సంయుక్తంగా ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల పరిధిలోని 17 గ్రామాల నుంచి 285 మంది వ్యక్తిగత రుణాలు కొరకు దరఖాస్తు చేసుకోగా 195 మంది హజరైనారని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమములో మంరడల పరిషత్ పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, మండల పరిషత్ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# మండలంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 4:** మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. మర్రివీడు లో పశువులు తాగు నీరు తోట్లు, చెరువులు పూడికతీత, జె. అన్నవరం గ్రామం లో పశువులు తోట్లు, చెరువులో పూడికతీత, తూర్పు లక్ష్మీపురం గ్రామంలో చెరువు పనులు, పశువుల నీటి తోట్లు, రమణయ్యపేట గ్రామంలో కాలువపనులు ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబదించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజ చేయడం జరిగిందని, పనులు నిష్పక్షపాతంగా రైతులకు మేలు జరిగే విధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. మర్రివీడు లో వ్యవసాయ తేమ కొలుసు యంత్రం ప్రారంభించారు.లింగంపర్తి, పేరవరం, సిరిపురం, యర్రవరం లలో రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎంపీపీ ప్రారంబి%శీ%చారు .ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, ఎంపీడీఓ కె.వి. సూర్యనారాయణ, ఏపీ ఓబి. సత్యనారాయణ, టి.ఎ లు మోషే, సూర్యప్రకాష్, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, స చివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి








**పెళ్లింట నెలకొన్న విషాదం**

**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 4:** మరో 15 రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కాల్సిన యువకుడు మృత్యుఒడిలోకి చేరుకున్నాడు. జీవితంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆ యువకుడి జీవితం అర్ధాంతరంగా ఆగిపోయింది. ఆ పెళ్లింట విషాదం నెలకొంది. పెళ్లి పనుల్లో నిమగ్నమై ఉన్న ఆ కుటుంబం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఆ ఇంటి చుట్టుపక్కల, గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన చిక్కాల శ్రీను (24)కి పెళ్లి నిశ్చయమైంది. పెళ్లి దగ్గర పడడంతో షాపింగ్ నిమిత్తం పెద్దాపురం వెళ్లి తిరిగి వస్తుండగా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి బంక్ వద్ద లారీ ఢీకొనడంతో బైక్ నడుపుతున్న శ్రీను కింద పడి తీవ్ర గాయల పాలవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. వెనుకకూర్చున్న వ్యక్తికి గాయాలయ్యాయి. విషయం తెలియగానే కుటుంబీకులు సంఘటన ప్రదేశానికి చేరుకుని బోరున విలపించారు. పెళ్లికి సిద్ధమైన తన కొడుకు విగతజీవిగా పడిఉండడం చూసిన తండ్రి గుండెలు అవిసేలా రోధించడండంతో చుట్టుపక్కల వారిని కంటతడి పెట్టించింది. ఈ సంఘటనతో మల్లేపల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. దీనిపై పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడును సన్మానించిన డాక్టర్ చల్లా



**ఆలమూరు,పెన్ పవర్, ఏప్రిల్ 04:**ఆలమూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. నూతన కార్యవర్గ అధ్యక్షునిగా ఆలమూరుకు చెందిన కాండ్రేగుల భీమశంకరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో మండల కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు స్వగృహం నందు ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భీమశంకరంకు దృశ్యాలువాలు కప్పి,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఉచిత న్యాయసలహాలు అందిస్తూ, బార్ అసోసియేషన్ ను అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ,గ్రామ ఉపసర్పంచ్ చల్లా సీతామహాలక్ష్మి భూషణం, శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం నాయకులు శ్రీపతి సూర్యనారాయణ,శ్రీపతి వీర్రాజు డిపిరావు,సాకా సత్తిబాబు,చల్లా సత్తిబాబు,చల్లా సూరిబాబు,చల్లా వెంకటేశ్వర్రావు,చల్లా ఉదయం, చల్లా పెరుమాళ్ళు,అడ్వకేట్ చల్లా సతీష్,చల్లా ప్రభ,చల్లా భాస్కర్రావు, చల్లా వెంకి,చల్లా సతీష్,చల్లా సూర్యారావు,మానేపల్లి శ్రీనివాసు,సామంతుల తాతారావు,సామంతుల నాని,కొమ్మన రఘు,కరెంట్ శ్రీనివాసు,శిరిగినీడి పట్టాభి,గంధం చంద్రం,గంటా పురుషోత్తం,గంటా వీర్రాజు,పురుషోత్తం వీర్రాజు,చిన్నం తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం ఏఎంసీ చైరన్ గా బ్రహ్మరాజు

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 4:**గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం ప్రకాశరావు పాలెం గ్రామానికి చెందిన యద్దనపూడి బ్రహ్మ రాజు ఎంపిక అయ్యారు. దీనికి సంబంధించి ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందినట్లు సమాచారం. నియోజకవర్గంలోని గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల ,ద్వారకాతిరుమల మండలాల పరిధిలో ఉన్న ఈ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపిక గత కొన్ని రోజులుగా కీలకంగా మారింది. టిడిపి అధికారంలోకి వచ్చినప్పటినుండి నామినేటెడ్ పదవులను ప్రభుత్వం ఎప్పుడు భర్తీ చేస్తుందా అని ఎందరో నాయకులు ఎదురు చూశారు. అందులో భాగంగానే వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన పలువురు కూటమి ప్రభుత్వంలోని అనుభవజ్ఞులైన నాయకులు తమ వంతు ప్రయత్నాలు కొనసాగించారు. అయితే ఈ నామినేటెడ్ పదవులను ఎప్పుడో భర్తీ చేయవలసి ఉంది. అనివార్య కారణాల వలన వాయిదాలు పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ పదవులనుభర్తీ చేయడంతో సమస్యకు పరిష్కారం లభించినట్లు అయ్యింది. దీనితో చైర్మన్ పదవి బ్రహ్మ రాజును వరించింది. ప్రస్తుత ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుకు అత్యంత సన్నిహితుడుగా పేరుపొందిన బ్రహ్మ రాజు ప్రకాశరావు పాలెం గ్రామ టిడిపి లో చక్రం తిప్పుతూ తనదైన శైలిలో రాజకీయం చేస్తూ నాయకుడిగా ముద్ర వేసుకున్నారు. గత వైసిపి హయంలో సైతం టిడిపి తరపున విజయం సాధించి గ్రామ ఉపసర్పంచ్ గా ఎంపిక కాబడ్డారు. అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే వెంకటరాజుకు వెన్నెముకగా నిలిచి నామినేషన్ల నుండి ఎన్నికలు ముగింపు వరకు తన ఛాయశక్తుల వెంకటరాజు విజయానికి కృషి చేసినట్లు అందరి చేత కొనియాడ పడ్డారు. అటువంటి బ్రహ్మ రాజుకు ఏఎంసి పదవి దక్కటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టిడిపిలో కష్టించి పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుంది అనడానికి బ్రహ్మరాజు ప్రత్యేక నిదర్శనం అని పలువురు అంటున్నారు. అంతేకాక బ్రహ్మరాజుకు ఎమ్మెల్యే ఆశీస్సులు, రాజకీయ అనుభవం, అదృష్టం అన్నీ కలిసి వచ్చిందని చెప్పవచ్చు. ఇది ఇలా ఉంటే విజయవాడ జోన్ పరిధిలో గోపాలపురం వ్యవసాయం మార్కెట్ కమిటీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. అటువంటి కమిటీకి చైర్మన్ గా ఎంపికైన బ్రహ్మరాజు కమిటీని అభివృద్ధి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పలువురు ఆశిస్తున్నారు.



# నేడు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

**కాజులూరు,పెన్‌పవర్,ఏప్రిల్4ః**కాజులూరు జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో శనివారం ఉదయం 9 గంటలకు బీసీ కార్పొరేషన్ లోన్లకు సంబంధించి బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు జరగ నున్నాయని ఎంపీడీవో జె.రాంబాబు అన్నారు. అనంతరం 11 గంటలకు కాపు సామాజిక వర్గానికి చెందిన దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగు తుందన్నారు. కావున ఆదరణ3లో పెట్టుకున్న దరఖాస్తుదారులు సంబంధిత పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు.

# ఆలమూరు ఏఎంసీ చైర్మన్గా వెంకటలక్ష్మి



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 04:**ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటలక్ష్మిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కూటమి ప్రభుత్వం ఒప్పందంలో భాగంగా జనసేన పార్టీకి కేటాయింపు చేశారు. ఏఎంసి చైర్మన్ పదవి ఓసి మహిళా కు రిజర్వేషన్ చేయటంతో జనసేన పార్టీ వెంకటలక్ష్మిని ఎంపిక చేసింది. ఈమె గతంలో ఆలమూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా పనిచేశారు. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎంపికైన వెంకటలక్ష్మి పలువురు అభినందించారు.

# మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన




**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది, వేద పండితులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

